ఒలింపియా గోల్డ్ మెడలిస్ట్ సూర్యనారాయణకు ఎస్పీ అభినందన

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: ఇటీవల ముంబై లో భారత ప్రభుత్వం నిర్వహించిన "ఒలింపియా అమెచూరు ఇండియా" బాడీ బిల్డింగ్ పోటీలో వీల్ చైర్ (దివ్యాంగుల) విభాగం కు సంభందించి జరిగిన పోటీలో జిల్లాకు చెందిన బాడీ బిల్డర్ ఈదుబిల్లి సూర్యనారాయణ లిగోల్డ్ మెడల్లి సాధించి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని, జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ ప్రశంశించారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కె.దయానంద్ తో కలిసి సూర్యనారాయణ సోమవారం నాడు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పుట్టుకతోనే పోలియో బారిన పడిన సూర్యనారాయణ ఏ మాత్రం నిరాశ చెందకుండా బాడీ బిల్డింగ్ పట్ల తన కున్న ఆశక్తితో సాధన చేస్తూ అనేక రాష్ట్రాల్లో జరిగిన పోటీల్లో మెడల్స్ సాధిస్తూ అదుతంగా రాణిస్తున్నాడని ప్రశంసించారు. వచ్చే ఏదాది మార్చి 6 న అమెరికాలో జరుగనున్న అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన సూర్యనారాయణ అక్కడ కూడా ప్రతిభ చాటి అంతర్జాతీయ స్థాయిలో జిల్లా కీర్తి ప్రతిష్టలు మరింతగా పెంచాలని అన్నారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ కు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె. దయానంద్ తదితరులు పాల్గొన్నారు. 2

విశాలాంధ్ర విజయనగరం
పేజి నెం. 9
మంగళవారం, 9, డిసెంబర్ 2025

పిజిఆర్ఎస్ వినతులను త్వరితగతిన పరిష్కరించాలి

ఆర్జిదారుల సమస్యల పరిష్కారంపై జిల్లా అధికారులను ఆదేశాలు

కలక్టర్ రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత జిల్లా అధికారులకు జిల్లా కలక్టరు ఎం .రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలక్టరు ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు విశేష స్పందన లభించింది. జిల్లా కలక్టరు, జాయింటు కలక్టరు, స్పెషల్ డిప్యూటి కలక్టర్లు తదితరులు ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విన్నారు. ఫిర్యాదుదారుల నుండి 273 వినతులు స్వీకరించి, వినతులపై తగు పరిష్కారం, చర్యలు చేపట్టుటకు సంబంధింత జిల్లా అధికారులను జిల్లా కలక్టరు ఆదేశాలు జారీచేసారు. రెవెన్యు శాఖకు సంబంధించి 120 వినతులు, డిఆర్డిఎ సంబంధించి 45 వినతులు, గ్రామ సచివాలయం శాఖకు సంబందించి 7 వినతులు, మున్సిపల్ శాఖ-10, విద్యా శాఖ %--% 4, జిల్లా పంచాయితీ శాఖ-13, విద్యుత్ శాఖ-10, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ-15, డి.సి.హెచ్.ఎస్.-2, హౌసింగు-4, ఇతర శాఖ నుండి 43 వినతులు స్వీకరించారు. ఈ సందరరేగా ఆయన మాటాలడుతు సంబంధిత అధికారులు అర్జీదారును కలిసి, మాట్లాడిన తర్వాతనే ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. అర్జీదారునితో మాట్లాడిన తేదీ, సమయం కూడా వారి రిపోర్ట్ లో నమోదు చేయాలన్నారు. పిజిఆర్ఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1100 పై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ నెంబర్ కు అందిన కాల్స్ కు కూడా సంబంధిత అధికారి సమాధానం సరైన రీతిలో అందజేయవలసి ఉంటుందన్నారు. ఆర్జిదారుల సమస్యల పరిష్కారంపై సంబంధింత అధికారులను తగు చర్యలు, సత్వర పరిష్కారానిని తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసారు.ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింటు కలక్టరు సేతు మాధవన్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు మురళి, డి.వెంకటేశ్వర రావు, రాజేశ్వరి, ప్రమీల గాంధీ, బి. శాంతి, కళావతి , సర్వే శాఖ ఎ.డి. ఆర్.విజయకుమార్, కలక్టరేటు పరిపాలనాధికారి దేవి ప్రసాద్, సి.పి.ఒ. బాలజి, జిల్లా విద్యాశాఖాధికారి మణిక్యంయుదు, వ్యవసాయ శాఖ జెడి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి అన్నపూర?మ్మ, బి.సి.సంక్షేమ అధికారి జ్యోతిశ్రీ, ఆర్.డబ్ల్యుఎస్ మరియు ఆర్ అండ్ బి ఎస్.ఇ.లు మార్కఫెడ్ మేనేజరు

ఫిల్టర్ నీరు తాగేమీరు.. కొళాయి నీటిపై ఫిర్యాదులు ఎందుకు?..

- ఫిర్యాదుదారులను హెచ్చరించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్

- ఆందోళనకు సిద్ధమవుతున్న కాలనీవాసులు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఫిల్టర్ నీరు తాగే మీరు కొళాయి ద్వారా సరఫరా అయ్యే మురుగునీటిపై ఫిర్యాదులు ఎందుకు చేస్తున్నారు.. అంటూ చీపురుపల్లి పంచాయతీ పరిధిలోని సచివాలయం 3 లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ అరవింద్ అనే ఉద్యోగి సోమవారం ఫిర్యాదుదారుల పట్ల వ్యంగంగా మాట్లాడారు. దీనిపై కాలనీవాసులు సదరు ఇంజనీరింగ్ అసిస్టెంట్ పనితీరుపైన ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడానికి సిద్ధపడుతున్నారు. సోమవారం జరిగిన ఈ సంఘటన వివరాలివి. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో యధావిధిగా సోమవారం రామాంజనేయ కాలనీ, అంబేద్కర్ కాలనీ తదితర ప్రాంతాలకు తాగునీటి సరఫరాను చేశారు. ఈ క్రమంలో కులాయి పైపులు ద్వారా సుమారు నాలుగు ఐదు బకెట్ల వరకు మురుగునీరు రావడమే కాక ఆ నీరు దుర్గంధం వెదజల్లడంతో స్థానికులు నీటి నిల్వలను ఫోటోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేశారు. దీనిపై స్పందించిన ఆర్డబ్ల్యుఎస్ అధికారి రామకృష్ణ తన బృందంతో రామాంజనేయ కాలనీలో పరిశీలించి నీటి నిల్వలను సేకరించారు. ఈ క్రమంలో తనతో పాటు అరవింద్ అనే ఇంజనీరింగ్ ఉద్యోగి విచారణలో పాల్గొని ఫిర్యాదుదారులపై వ్యంగంగా మాట్లాడారు. మీరు ఏ నీరు తాగుతున్నారు.. ఫిల్టర్ నీరు తాగే మీకు కొళాయి నీటిపై ఫిర్యాదు చేయవలసిన అవసరం ఏంటి.. మీ ఫిల్టర్ నీరు తీసుకురండి పరీక్షలు చేస్తాం.. మినరల్స్ ఎందులో ఎక్కువ ఉన్నాయో చూపిస్తాం.. అంటూ ఫిర్యాదుదారులను బెంబేలెత్తించే విధంగా సదరు ఉద్యోగి మాట్లాడం పట్ల స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక మీ ఇంట్లో ఎవరెవరు ఏ ఉద్యోగాలు చేస్తున్నారు.. వారి వివరాలు చెప్పండి అంటూ ఫిర్యాదుదారును బెదిరిస్తూ సదరు ఇంజనీరింగ్ అసిస్టెంట్ హుకుంచేయడం పట్ల ఆయన పనితీరును దుయ్యబడుతున్నారు. ఈ సంఘటనకు సంబంధించి ఆర్డబ్ల్యుఎస్ ఏఈ రామకృష్ణ స్థానికంగా నీటి నిల్వలను సేకరించి రెండు రోజుల్లో ఎటువంటి సమస్య లేకుండా పరిష్కరి స్తామని స్థానికులకు హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది. ఇదిలా ఉండగా ఫిర్యాదుదారుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ పైన చర్యలు తీసుకోవాలంటూ కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటన పైన స్థానిక ఎంపీడీవో సురేష్ ను వివరణ కోరగా.. సదరు ఇంజనీరింగ్ అసిస్టెంట్ పైన చర్యలు తీసుకుంటామని, త్రాగు నీటలో కలుషితం జరగకుండా చర్యలు చేపడతామన్నారు.

'అమ్మచెక్కిన బొమ్మ నాటిక'కు అద్భుత ఆదరణ : భీశెట్టి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : డాక్టర్ పివిజీ రాజు కళావేదిక, మరియూ హెల్పింగ్ హ్యాండ్స్ ఇగ్రాస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గురజాడ కళాభారతి ఓపెన్ ఆడిటోరియం లో జరిగిన అమ్మచెక్కిన బొమ్మ నాటికను ప్రజలు గొప్పగా ఆదరించారని డాక్టర్ పీవిజీ రాజు కళావేధిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు . సోమవారం సంస్థ కార్యాలయంలో నిర్వాహకుల బృందం తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ సామాజిక అంశాన్ని ఇతివృత్తంగా చేసుకొని రచన చేసిన జ్యోతిరాజ్, దర్శకుడు గోవాడ వెంకట్ అదుతమైన ప్రదర్శన చేసారని హైదరాబాద్, (తెలంగాణా)నుండి ప్రత్యేక ప్రదర్శన కోసం కళాకారులు వచ్చి ప్రదర్శన ఇచ్చారని,యువత పెద్ద సంఖ్యలో హాజరై నాటికను తిలకించి ఆనందం పొందారని భీశెట్టి అన్నారు,మొదటిసారి అంతమంది నాటికల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కళాకారులు కూడా తమ ఆనందం వ్యక్తం చేశారని,మంచి నాటికను విజయవంతంచేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ఆయన అన్నారు. సమావేశంలో నిర్వాహకులు దవడ కొండబాబు,తాడేపల్లి నాగేశ్వరరావు, ఇప్పలవలస గోపాలరావు, తాత్రాజు రాజారావు,తుమ్మగంటి రామ్మోహన్ రావు, మమ్ముల తిరుపతి రావు,కొటానా ఆదినారాయణ, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

పుర సేవలు మరింత విస్తృతం

నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం : ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి పుర సేవలను మరింత విస్తృత పరచనున్నట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. సోమవారం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 2 ఫిర్యాదులు అందాయి. వాటిని స్వీకరించిన కమి షనర్ పల్లి నల్లనయ్య ఫిర్యాదుల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 1, టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 1 ఫిర్యాదు అందాయి. ఈ సందరరేగా మీడియాతో కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటిలో వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు తగు చర్యలు చేపడుతున్నామన్నారు. నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని కూడా పరిష్కరిస్తున్నామన్నారు. అలాగే సిబ్బంది దృష్టికి వచ్చిన ఫిర్యాదులను కూడా వెంటనే పరిష్కారం దిశగా చొరవ చూపాలని ఆదేశిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు,పాల్గొన్నారు.

పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి పర్యటన

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం లో మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి, పర్యావరణ ఇంజనీర్ సోమేశ్వ రరావు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో సాయి నగర్ సచివాలయ పరిధిలోగల రైల్వే స్టేషన్ రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, సాయి నగర్ మరియు జ్యూట్ మిల్ ఏరియాలలో పర్యటించారు. రైల్వే స్టేషన్ రోడ్ లో గల విజయలక్ష్మి మెస్ వద్ద కాలువల పై ఉన్న పలకలను తొలగించి డీసిల్టేషన్ చేయించాల్సిందిగా ఆదేశించారు. ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలను నాటించి సుందరీకరణ చేసేయాలని ఆదేశించారు. రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ పైన గల మొక్కలకు షేపింగ్ చేయించాలని ఆదేశించారు. రోడ్డుపైన చెత్తలు లేకుండా చూడాలని సానిటరీ ఇన్స్పెక్టర్ మురళి ని ఆదేశించారు.

లోక్ అదాలత్ ద్వారా కేసులు సత్వర పరిష్కారం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఈనెల 13వ తారీఖున జరగబోవు జాతీయ లోక్ అదాలత్ సందరరేగా శృంగవరపుకోట జూనియర్ సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి న్యాయవాదులతో సమావేశం జరిపారు. ఈ సందరరేగా న్యాయమూర్తి మాట్లాడుతూ జరగబోయే జాతీయ లోక్ అదాలత్ కు ఎక్కువ వ్యాజ్యాలను పంపించడం ద్వారా అధిక సంఖ్యలో రాజీ పరిష్కారం చేయుటకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయవాదులు వారి యొక్క కక్షిదారులను సమన్వయం చేయడం వలన అధిక సంఖ్యలో కేసులు రాజీ ద్వారా పరిష్కారమయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. సివిల్ కేసులలో రాజీ అవడం ద్వారా వాది చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి వాపస్ ఇవ్వడం జరుగుతుందని కక్షిదారులకు తెలియజేయడం ద్వారా అధిక సంఖ్యలో రాజీకి ప్రోత్సహించేందుకు అవకాశముంటుందన్నారు. ఈ సమావేశానికి సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొండ్రు

విశాలాంధ్ర-రాజాం : ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ చెప్పారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోని 16 మందికి రూ. 7.63 లక్షలు సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు నియోజకవర్గంలో దాదాపుగా రూ.1.48 కోట్ల మేరకు సిఎం సహాయ నిధి అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం కు చాలా ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గురవాన నారాయణరావు, దూబ ధర్మారావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, నంది సూర్యప్రకాశ్రరావు, సంతకవిటి సొసైటీ అధ్యక్షులు చెలికాని మహేష్, టంకాల కన్నంనాయుడు, మరిపి జగన్మోహన్ రావు, మద్దు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పండించిన ప్రతి గింజకి గిట్టుబాటు ధర

రైతు ఖాతాలో 48 గంటల్లోనే నగదు

కేజీపూడిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-వేపాడ: రైతుల పంటకు సరైన ధర కల్పించడమే ప్రభుత్వ స్పష్టమైన ధ్యేయమని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు. మండలంలోని కేజీపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె శనివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందరరేగా స్థానిక టిడిపి నాయకులు పరవాడ జగదీష్ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛరే అందించి, శాలువాతో సత్కరించారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలుకు పాల్పడుతున్న దళారుల దోపిడీకి ముగింపుకు ప్రభుత్వమే రైతుకు అండగా ఉంటుందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే 48 గంటల్లోనే డబ్బు రైతు ఖాతాలో జమ అవుతుందని స్పష్టం చేశారు. అధికారులు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం కావడంతో కేజీ పూడి గ్రామ రైతుల్లో ఆనందం నెలకొంది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం. స్వాతి,టిడిపి ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, మాజీ సర్పంచ్లు గోలగాని కృష?మూర్తి,చల్లా వెంకటరావు, అవగడ్డ పిన్నం నాయుడు, నాయకులు పరవాడ జగదీశ్, బూత్ ఇంచార్జ్ మమ్ములూరి సూర్యనారాయణ, సింహాద్రి, సత్తిబాబు,గ్రామ అధ్యక్షుడు రొంగలి పోలినాయుడు, ఎన్డీయే కూటమి నాయకులు, స్థానిక అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

10న వైసీపీ కోటి సంతకాలు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అందుకు నిరసనగా ఈ నెల 10న రాష్ట్రవ్యాప్తంగా జరుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలో జరుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు పిలుపునిచ్చారు. సోమవారం నియోజక వర్గం బొబ్బిలి వైఎస్ఆర్సిపి పార్టీ క్యాంప్ కార్యాలయంలో నాలుగు మండలాలు మున్సిపాలిటీ నాయకులతో సమీక్ష సమావేశం మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు నిర్వహించారు. ఈనెల 10వ తారీకు అనగా బుధవారం జరగబోయే నియోజకవర్గస్థాయి కోటి సంతకాల సేకరణ ఒక ఉద్యమంలా చేపట్టాలని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సావు వెంకట మురళీకృష?రావు, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘ ఉద్యోగుల ధర్నా

విశాలాంధ్ర-గజపతినగరం: సహకార సంఘ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం శనివారం నుండి ఆందోళన కార్యక్రమాలు ప్రారంభమైన విషయం విధితమే. సోమవారం స్థానిక డిసిసిబి బ్రాంచ్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. పీఎసిఎస్ ఉద్యోగుల జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి డి. నారాయణరావు మాట్లాడుతూ జీవో నెంబర్ 36ను వెంటనే అమలుపరిచి 2019, 2024 తాలూకా పెండింగ్లో ఉన్న వేతన సవరణలు చేసి, అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని ఉద్యోగులకు చెల్లించే గ్రాడ్యుటి సేవింగ్ విధించి రెండు లక్షలు మాత్రమే చెల్లిస్తున్నానన్నారు. గ్రాడ్యుటి చట్టాన్ని ప్రకారం గ్రాడ్యుటి చెల్లింపు చేయాలని సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే వయసు 62 సంవత్సరాలు అమలు చేయు మొదలగు డిమాండ్స్ పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సహకార సంఘ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యం ప్రజల హక్కు

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: ప్రభుత్వ వైద్యం ప్రగల్ హక్కు అని ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేయడం అధికారాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని జడ్పీ ఛైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని గోల్డ్ స్టార్ జంక్షన్ లో శ్రీ వెంకట సాయి కళ్యాణ మండపంలో కోటి సంతకాల సేకరణ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలు అన్ని నీరుగారిపోయాయని అన్నారు. దేశంలో విమానాలను ప్రభుత్వం నడిపించవలసిన బాధ్యత ఉన్నప్పటికీ ప్రైవేటు వ్యక్తులకు విమానాలను అప్పజెప్పడం వంటి కార్యక్రమం పౌర విమానయాన కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు సరైన సమాధానం చెప్పలేక పలాయనం చిత్తగించారని అన్నారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ అంతా ప్రైవేటు పరం జరుగుతుందని దీనివలన ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. పేదల పక్షాన వైసిపి నాయకులు ,కార్యకర్తలు నిలబడి ప్రజలకు న్యాయం చేసే విధంగా పోరాటం చేయాలని అన్నారు ఈనెల ప దీన నియోజకవర్గం కేంద్రం ఎస్ కోటలో, 15న జిల్లా కేంద్రం విజయ ఎనగరంలో, భారీ కార్యక్ర మాలు పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొని ఈ నెల 17న రాష్ట్ర గవర్నర్ కికోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి సమర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, నెక్కల నాయుడు బాబు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, మాజీ జడ్పీ చైర్పర్సన్, పార్లమెంట్ కార్యదర్శి శోభ స్వాతిరాణి, నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ..

బంగ్లాదేశ్ చెరలో మత్స్యకారులు కుటుంబాలకు అండగా ఉంటాం...

ఎమ్మెల్యే నాగమాధవి

విశాలాంధ్ర-భోగాపురం: చేపల వేటకు వెళ్లి బంగ్లాదేశ్లో అనుకోని పరిస్థితుల్లో చిక్కుకున్న మత్స్యకారుల కుటుంబాలు అనిశ్చితి, భయాందోళనలతో తల్లడిల్లుతున్న వేళ వారికి అండగా నిలిచి భరోసా నింపారు నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగమాధవి. సోమవారం ఆమె కొండరాజుపాలెం గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాల ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్నారు. తొలి విడత సాయంగా మొత్తం లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రతి కుటుంబానికి పదివేలు రూపాయలతో పాటు బియ్యం బస్తాలు, నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ మన మత్స్యకారులు బంగ్లాదేశ్ చెరలో ఉండడం తీవ్రంగా కలవర పరుస్తోందన్నారు. వారిను సురక్షితంగా తీసుకురావడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదిస్తూ అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాధిత కుటుంబాలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో మా వంతు సహాయాన్ని అందిస్తున్నామన్నారు. షరీ, హ్యాచరీ సంస్థల సహకారంతో తొలి విడత సాయం అందించామని పేర్కొన్న నాగమాధవి, త్వరలోనే కూటమి నాయకులు, ప్రభుత్వం నుంచి రానున్న రెండో విడత సహాయాన్ని కూడా బాదిత కుటుంబాలకు చేరవేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువతతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

రెండు పంటల భూముల్లో స్టీల్ ప్లాంట్ వద్దు

రైతుల ఆందోళన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజయనగరం జిల్లా గుర్ల మండలంలోని దమరసింగ్, వల్లాపురం, బెల్లానపేట, మణిపురుపేట, ఎన్ఎన్ఆర్పేట, కెల్ల గ్రామాల పరిధిలో సంవత్సరానికి రెండు పంటలు పండే సస్యశ్యామల భూములను సూపర్ స్మెల్టర్స్ స్టీల్ పరిశ్రమ కోసం స్వాధీనం చేసుకోవద్దని రైతులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదురుగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.తోటపల్లి రిజర్వాయర్ నిర్మాణం తరువాత వ్యవసాయం%-%పాడి పెంపకం విస్తరించి, గ్రామాల జీవనాధారం పూర్తిగా ఈ భూములపైనే ఆధారపడి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంచే ఎలాంటి సమాచారం లేకుండా, పంచాయితీలను సంప్రదించకుండానే అధికారులు భూసర్వేలకు దిగడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు.స్టీల్ పరిశ్రమ వస్తే వ్యవసాయం, పాడి, ఉపాధి పూర్తిగా దెబ్బతిని, రామతీర్థం-బోడికొండ వంటి పర్యాటక ప్రాంతాలు, చంపావతి నది తాగునీటి వనరులు కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి నష్టం జరగని ఇతర ప్రాంతాలకు పరిశ్రమను తరలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం వెంకటేశ్వర్లు, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి రాంబాబు మీసాల ప్రసాద్ సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిబుగత అశోక్, తుమ్మి అప్పలరాజు దొర తదితర పార్టీ నేతలు నాయకులు ,రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-రాజాం: బాల్య వివాహాలు సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపతాయని, ముఖ్యంగా బాలికల భవిష్యత్తు, ఆరోగ్యంపై చెడు ఫలితాలు చూపుతా యని ఐసిడిఎస్ సిడిపిఓ సి.హెచ్. సన్యాసమ్మ అన్నారు. సోమవారం బాల్య వివాహాల నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే వివాహ బంధంలోకి ప్రవేశించడం వల్ల మానసిక, శారీరక ఆరో గ్యంలో సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినా, నిర్వహించినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండలస్థాయి సిఎంపిఓలు, సూపర్వైజర్లు బంగారమ్మ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. ..

సాయుధ దళాల పతాక నిధికి విరాళం

కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: ఈ నెల ఏడవ తేదీన జాతీయ సాయుధ దళాల పతాక దినోత్సవం సందరరేగా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి సాయుధ దళాల పతాక నిధికి విరాళం అందజేశారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందిస్తున్న సైనికులకు, మాజీ సైనికులకు, వారి వారి కుటుంబ సభ్యులకు పతాక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యుద్ధాల్లో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఆయన శ్రద్ధాంజలి ఘటించారు.దేశ భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న సైనికుల సంక్షేమార్థం అందరూ వారి సామర్థ్యానికి తగ్గట్టు విరాళాలు అందించి, పతాక నిధికి సహకరించాలని కలెక్టర్ రాంసుందర్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి ప్రసాద్ రావు మరియు సిబ్బంది, ఎన్సిసి అధికారులు, సిబ్బంది, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలకు పట్టాలు ఇప్పించండి

విశాలాంధ్ర-జామి: మండలంలోని జాగరం గ్రామంలో నివాసానికి అనుకూలమైన స్థలాలు ఉండగా, గతంలో విఆర్వో, స్థానిక నేతలు మాటలు విని ఖాళీ స్థలాలు లేవని నివేదిక ఇచ్చారని జాగరం సర్పంచ్ వసి పార్వతి తెలిపారు. ఈమేరకు ఆమెతోపాటు సర్పంచ్ ప్రతినిధి వసి రాములు, పలువురు నిరుపేదలు సోమవారం జిల్లా గ్రీవెన్స్లో ఫిర్యాదు చేసారు. తామంతా నిరుపేదలమని, ఇళ్ళస్థలాల కోసం గతంలో దరఖాస్తులు చేసుకున్నా మని, కానీ విఆర్వో నివేదిక కారణంగా జాగరంలో స్థలం లేదని భీమసింగి పంచాయితీ పరిదిలో ఇస్తామని చెప్పారన్నారు. కానీ తమ రెవెన్యూ ఖాళీస్థలాలు ఉన్నాయని, ఆధారాలతో పాటు విన్నవించారు. అధికారులు తక్షణమే స్పందించి తమకు స్థలాలను మంజూరు చేయాలని కోరారు.

సత్య డిగ్రీ కళాశాల విద్యార్థిని కి వెయిట్ లిఫ్టింగ్ లో బంగారు పతకం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ, పీజీ కళాశాల బిఎ తృతీయ సంవత్సరం విద్యార్థిని ఎస్. పల్లవి ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో అదుతే విజయాన్ని సాధించి కళాశాలకు ఎంతో గౌరవం తీసుకొచ్చింది.వెయిట్ లిఫ్టింగ్లో 69 కిలోల విభాగంలో పాల్గొన్న పల్లవి, 90 కిలోల స్నాచ్ మరియు 110 కిలోల క్లీన్ & జర్క్లిఫ్ట్ చేసి అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకం ను కైవసం చేసుకుంది.పల్లవి సాధించిన ఈ విజయం ఆమె కఠినమైన సాధన, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనం. ఆమె విజయంతో సత్య డిగ్రీ కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ , మాజీ పార్లమెంట్ సభ్యులు అయిన డాక్టర్. బొత్స ఝాన్సీ లక్ష్మీ , సత్య విద్యా సంస్థల ట్రేజరర్ డాక్టర్. అనూష, సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి సూరప నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్, కోచ్ చల్లా రాము, అధ్యాపకులు నిర్వహణ వర్గం సంతోషం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరెన్నో విజయాలు సాధించాలని ఝాన్సీ లక్ష్మీ ఆకాంక్షిస్తూ నగదు బహుమతిని ప్రధానం చేశారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వా లని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా సమితి కార్యవర్గ సభ్యులు దేగల అప్పలరాజు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, దేగల అప్పలరాజు మాట్లాడుతూ ఎస్ కోట నియోజకవర్గం కొత్తవలస మండలంలో 2018లో తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు పట్టాలు ఇచ్చి స్థలం చూపని వారికి ప్రస్తుతం పరిగణలోకి తీసుకొని మూడు సెంట్లు స్థలం ఇవ్వాలన్నారు . 2018లో సర్వేనెంబర్ 173 169 కొత్తవలసలో పట్టాలు పంపిణీ చేశారని అనంతరం వైసిపి ప్రభుత్వం హయాంలో కొంతమంది పట్టాలు వాపస్ చేసి కొత్త పట్టాలు, స్థలం ఇల్లు మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం అనేకమందికి స్థలాలు చూపలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అనేకసార్లు ఈ విషయంపై అధికారులకు తెలియజేసినప్పటికీ ఫలితం లేదన్నారు. ఎంక్వేరీ పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప ప్రజలకు న్యాయం చేసేందుకు ప్రయత్నం చేయకపోవడం అన్యాయం అన్నారు. కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీ ప్రకారం పట్టణాల్లో రెండు సెంట్లు , గ్రామాల్లో మూడు సెంట్లు పట్టాలివ్వాలన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ ఈశ్వరమ్మ, ఎం రేవతి, వి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

హక్కులను కాలరాస్తున్న కూటమి పాలకులు.. వైసీపీ నాయకుల ధ్వజం..

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఉచిత విద్య.. ఉచిత వైద్యం వంటి ప్రజల హక్కులను కూటమి పాలకులు కాలరాస్తున్నారు అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దశమెత్తారు. సోమవారం చీపురుపల్లి పట్టణంలో మూడు రోడ్డుల కూడలిలలో మెడికల్ కాలేజీ లలి లిప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూష సారథ్యంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్యాంగ నిబంధనలు సైతం ఉల్లంఘిస్తూ కూటమి పాలకులు ప్రజల హక్కులను తుంగలో తొక్కుతున్నారన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడం వలన పేద విద్యార్థులకు ఉచిత వైద్యం ఉచిత విద్య దూరమవుతుందని, కూటమి పాలకుల అనాలోచిత నిర?యాన్ని వెనక్కి తీసుకోకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున నిరంతర పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసన యుడు, మీసాల వరహాల నాయుడు,బెల్లాన వంశీకృష్ణ చీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి,రాష్ట్ర రైతువిభాగం జాయింట్ సెక్రటరీ ధన్నాన జనార్ధన, నియోజకవర్గం వాలంటీర్ల విభాగం అధ్యక్షులు బెల్లాన త్రినాథరావు,చీపురుపల్లి మండల పార్టీ నాయకులు పతివాడ రాజారావు ,అధికారుల శ్రీనుబాబు, రేవళ్ల సత్తిబాబు,బమ్మిడి కార్తిక్, చీపురుపల్లి పంచాయతీ ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు,పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పచ్చని పొలాలను నాశనం చేస్తూ స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి తాము వ్యతిరేకం....

రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: చీపురుపల్లి నియోజకవర్గంలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా సోమవారం విజయనగరం లో జరిగిన ఆందోళన కు రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఈ మేరకు సోమవారం చీపురుపల్లి నియోజకవర్గ రైతులు తమ ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ విజయనగరం లో నిర్వహించిన ర్యాలీకి రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసరపు శేఖర్ యాదవ్ మద్దతిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షించుకోవడంలో తంటాలు పడుతున్న కూటమి ప్రభుత్వం విజయనగరం జిల్లా గుర్ల మండలంలో పచ్చని పొలాలను పాడుచేస్తూ ఇక్కడ స్టీల్ ప్లాంట్ నిర్మించదానికి పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, తమ సంపూర్ణ మద్దతు ఇక్కడ రైతులకు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఉద్యమానికి మద్దతుగా భారత చైతన్య యువజన పార్టీ నేత బోడే రామచంద్ర యాదవ్ ని తీసుకువచ్చి ఆందోళన చేపడతామని తెలిపారు. చీపురుపల్లి నియోజకవర్గం ప్రజలకు, రైతులకు ఎటువంటి సమాచారం లేకుండా స్టీల్ ప్లాంట్ నిర్మించదానికి ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వడం సరి కాదని దీన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ని రైతుల తరఫున ఆశ్రయించి ఉద్యమానికి పిలిచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన లో అధిక సంఖ్యలో స్థానికులు రైతులు, యువత పాల్గొన్నారు.

చెరుకు క్రషింగ్ పురోగతిపై జెసి సమీక్ష

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో చెరుకు క్రషింగ్ కార్యకలాపాల పురోగతిని జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ సోమవారం సమీక్షించారు. చెరుకు రవాణా, క్రషింగ్, రైతులకు చెల్లింపులు, మిల్లుల పనితీరుపై అధికారులు వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే క్షేత్రస్థాయిలో సమావేశం నిర్వహించి రైతుల సమస్యలు, షుగర్ ఫ్యాక్టరీల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటామని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నిర?యించిన చెరకు ధరను ప్రజాప్రతినిధుల సమక్షంలో అధికారికంగా ప్రకటించనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో చెరుకు విస్తీర?ం రెండున్నర లక్షల టన్నులుగా ఉండగా, అది నాలుగు లక్షల ఎకరాలకు విస్తరించాల్సిన అవసరం ఉందని జెసి పేర్కొన్నారు. చెరకు సాగు విస్తరణకు వ్యవసాయ శాఖ అధికారులు, తాసిల్దార్లు కృషి చేయాలని ఆదేశించారు. చెరకు సాగు పెంపుతో షుగర్ ఫ్యాక్టరీల మిల్లింగ్ సామర్థ్యం సక్రమంగా వినియోగించుకునే అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. సమావేశంలో కేన్ కమిషనర్ %ఒ% డిప్యూటీ కమిషనర్ (షుగర్ ఫ్యాక్టరీ) ఎం. సత్యనారాయణ, సంకిలి షుగర్ ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ వెంకట సూర్య, కేన్ హెడ్ కమల్ పట్నాయక్, చీపురుపల్లి ఆర్డీవో సత్యవేణి, జిల్లా వ్యవసాయ అధికారి వి టి రామారావు, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో విద్యార్థికి తీవ్ర గాయాలు

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-మెంటాడ: మండలంలోని ఆంధ్ర జెడ్పీ హైస్కూల్లో టెన్త్ విద్యార్థి కిలారి రామ్ చరణ్ సోమవారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. ఉదయం ప్రత్యేక తరగతి నిమిత్తం హైస్కూల్ కు వచ్చిన విద్యార్థి, క్లాసులు ప్రారంభానికి సమయం ఉండడంతో కొత్తగా నిర్మిస్తున్న పాఠశాల పైభాగానికి వెళ్ళాడు.పాఠశాల పైనుంచి కొద్దిసేపటికే పైనుంచి కిందకు పడిపోయాడు.శబ్దం విని అక్కడే ఉన్న విద్యార్థులు పరిగెత్తారు.పడివున్న విద్యార్థిని చూసిన సహచర విద్యార్థులు భయంతో కేకలు వేయడంతో గ్రామస్తులు అక్కడకు చేరుకున్నారు. గాయపడిన విద్యార్థి రామ్ చరణ్ ను ఉపాధ్యాయులు, గ్రామస్థులు హుటాహుటిన గజపతినగరం ఏరియా ఆస్పత్రికి తీసుకువెళ్లగా, పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి వైద్యులు విజయనగరం జీజీహెచ్ కు తరలించారు. శరీరం పై గాయాలు బట్టి విద్యుత్ ఘాతానికి గురైనట్లు వైద్యులు స్పష్టం చేశారని కుటుంబ సభ్యులు చెప్పారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

పాఠశాల భవనం నుంచి వెళ్తున్న విద్యుత్ వైర్లు తొలిగించాలని ఉపాధ్యాయులు విద్యుత్ శాఖ అధికారులను లిఖితపూర్వకంగా కోరారని, తమ పిర్యాదు పట్టించుకోకపోవడం వలనే ప్రమాదం సంభవించిందని ఎంఈఓ మోహనరావు, హై స్కూల్ ఉపాధ్యాయులు ఆరోపించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. ఆశుపత్రి లో చికిత్స పొందుతున్నా కిలారి రామ్ చరణ్ ను పరామర్శించి రామ్ చరణ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న డిప్యూటీ డిఇఓ కె.మోహన్ రావు యం.ఇ.ఓ శివాజీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - జామి: మండలంలోని విజినిగిరి గ్రామంలో ఉన్న విజినిగిరి హెల్పింగ్ హాండ్స్ సంస్థ ప్రతీ నెలా గ్రామంలోని నిరుపేదలకు నెలవారీ రేషన్ సరుకులను ఉచితంగా అందజేయడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఈనెల నిత్యవసర వస్తువులను గ్రామంలోని పెద్దల చేతుల మీదుగా నిరుపేదలకు అందజేసారు. ఈకార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కొవ్వాడ సన్యాసినాయుడు, కిలారి శ్రీనివాసరావు, కె.రమేష్, వి.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలపై ఆందోళనలు

ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగులు తమ దీరకాలిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఎఐబీఈఎ మరియు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నిరసనలు నిర్వహించారు. చీపురుపల్లి డీసీసీబీ బ్రాంచ్ వద్ద జరిగిన ధర్నాలో అనేక మంది ఉద్యోగులు పాల్గొన్నారు. ఉద్యోగుల సంఘం నేతలు మాట్లాడుతూ, గత సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కీలక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 2019, 2024 పెండింగ్ వేతనాల విడుదల, గ్రామ సహకార సంఘ సిబ్బందికి గ్రాచ్యుటీ పెంపు, ఆరోగ్య బీమా సౌకర్యాల మెరుగుదల, పదోన్నతులు, ప్రొమోషన్లు, డీఎల్ఎస్ఎఫ్ ద్వారా ఉద్యోగ భర్తీలు వంటి కీలక అంశాలను వారు ప్రస్తావించారు. 'ఉద్యోగుల కష్టాలు దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని" యూనియన్ నాయకులు హెచ్చరించారు.దీంతో సహకార సంఘాలలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగుల ఆందోళన మళ్లీ ప్రధానంగా మారింది. పోరాడితే పొందుతాం సాధించి తీరుతాం!" అంటూ ధర్నా ప్రాంగణం మార్మోగింది.

ఐయన్‌టియస్ఓలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పరీక్షలలో ఐ ఎన్.టి.ఎస్.ఓ పరీక్షల్లో పట్టణంలో రింగ్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో లెవెల్ 1 నుండి లెవెల్ 2కి వివిధ విభాగాల్లో మొత్తం 874 మంది ఎంపికైనట్లు పాఠశాల ప్రాంతీయ సంచాలకులు వి. శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో 3 లెవెల కు ఎక్కువమంది ఎంపిక కావాలనీ కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఎం. విక్రమ్ పాఠశాల డీన్. సూర్యచంద్ర, ఇన్చార్జులు సత్యనారాయణ, హరిక ృష్ణ ఆర్ శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

4మాసాల్లో పోక్సో కేసులో నిందితుడికి 20 సం.ల జైలు, జరిమానా

ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా మహిళా పోలీసు స్టేషనులో 2025 .లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు విజయనగరం పట్టణం గాజులరేగకు చెందిన బొండపల్లి సత్యారావు (59 సం.లు)కు విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే. నాగమణి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5వేలు జరిమానా విధించడంతో పాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలు మంజూరు చేస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే విజయనగరం పట్టణం గాజులరేగకు చెందిన బొండపల్లి సత్యారావు, (59సం.లు) తన మనవరాలు అయిన ఒక మైనరు బాలిక (6 సం.లు)ను ఇంట్లో ఎవరు లేని సమయంలో బలాత్కారం చేసాడు. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లి మహిళా పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా, మహిళా పిఎస్ ఎస్ఐ జి.శిరీష పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసారన్నారు. అనంతరం, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఆర్.గోవిందరావు కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. నిందితుడు బొండపల్లి సత్యారావు (59సం. లు) పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 5 వేలు జరిమాన విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలు మంజూరు చేస్తూ తీర్పు వెల్లడించారని తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎం.ఖజానారావు వాదనలు వినిపించారన్నారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసి, నిందితుడిని శిక్షించబడే విధంగా సమర్థవంతంగా పని చేసిన మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, సి.ఐ. ఇ.నరసింహ మూర్తి, సి.ఎం.ఎస్. హెచ్.సి. సిహెచ్, రామకృష్ణ, కోర్టు కానిస్టేబులు జి.సూరపు నాయుడు, స్పెషల్ పిపి ఎం.ఖజానా రావులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఏకగ్రీవంగా జరిగిన ఏపీఎన్జీజీవో తెర్లాం యూనిట్ ఎన్నికలు

విశాలాంధ్ర-తెర్లాం మండల కేంద్రంలో సోమవారం అనగా డిసెంబరు 8 న ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం తెర్లాం తాలూకా యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల షెడ్యూల్ లో భాగంగా నామినేషన్ ప్రక్రియ లో ఈరోజు సింగల్ సెట్ నామినేషన్ లు రావడం తో ఎన్నికలు ఏకగ్రీవం గా జరిగాయని ఎన్నికల అధికారి జి. సూర్యనారాయణ సహాయ ఎన్నికల అధికారి బి.రామారావు ప్రకటించారు. నూతన ప్రెసిడెంటుగా ఎన్ నాగేశ్వరరావు మెడికల్, అసోసియేట్ ప్రెసిడెంటుగా పి.వినయ్‌కుమార్ పంచాయతీ రాజ్ ఎన్నికయ్యారు, ఉపాధ్యక్షులుగా సి. హెచ్ జోగి నాయుడు మెడికల్ ఏం.మహేష్ పంచాయతీ రాజ్ ఏస్.దాస్ హాస్టల్ వెలోర్, కార్యదర్శి గా కె.ప్రసాద రావు పంచాయతీ రాజ్ పి సత్యనారాయణ వి.రామ్ గోపాల్ ,సి హెచ్.నిర్మలా దేవి మెడికల్ కోశాధికారిగా టి.అరుణ్ సూర్య ఖజానా శాఖ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు జిల్లా కౌన్సిల్ సభ్యులు పి శివ ప్రసాద్ ,ఎస్.వసంత రావు,పావని, కృష్ణంనాయుడు, విజయ్ కిరణ్ ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగాకె బి.బలరాం నాయుడు వ్యవహరించారు. ఈ సందరరేగా ఉద్యోగులతో, ముఖ్యంగా హాజరైన మహిళా ఉద్యోగులు తో మెయిన్ రోడ్‌లో భారీర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో విజయనగరం జిల్లా ఏపీఎన్జీజీఓ అధ్యక్షులు టి.శ్రీధర్ బాబు , కార్యదర్శి ఏ. సురేష్ పార్వతీపురం మన్యం జిల్లా అడ్ హాక్ కమిటీ చైర్మన్ జీ.వి. ఆర్ .ఎస్.కిషోర్ సాలూరు అధ్యక్షులు బి.పద్మలత జిల్లా ఉపాధ్యక్షులు స్వప్న , కెబి శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే పి ర్ సి మంజూరు చెయ్యాలని ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ బత్యాలు క్లియర్ చెయ్యాలని నోషనల్ ఇంక్రిమెంట్, ఈ హెచ్ స్ లో లోపాలు ఇతర సమస్యలపై నిరంతరం సుదీర్ఘపోరాటం చేస్తున్న రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ విద్యాసాగర్, కామ్రేడ్ డివి రమణ ఆదేశములు ప్రకారం ప్రతి కార్యాచరణను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో విజయనగరం పట్టణ అధ్యక్షులు వై ఆనంద్ కుమార్, యూనిట్ అధ్యక్షులు, చీపురుపల్లి తాలూకా యూనిట్ కార్యదర్శి అప్పల స్వామి ,పార్వతీపురం తాలూకా యూనిట్ నాయకులు దుర్గా ప్రసాద్ మధు శంకర్, మీసాల శ్రీధర్ బితదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హిందీ ప్రతిభా పరీక్షల నిర్వహణ

అభినందించిన హిందీ మంచ్ నాయకులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : హిందీ సేవా సదన్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 6 నుండి 10 తరగతుల విద్యార్థులకు హిందీ టాలెంట్ టెస్ట్ సోమవారం ఉత్సాహంగా జరిగింది. ఉమ్మడి ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో హిందీ మంచ్ సంస్థ ద్వారా వివిధ పాఠశాలల నుండి దాదాపు 3,000 మంది ప్రతిభా పరీక్షలకు హాజరైనట్లు హిందీ మంచ్ ఉత్తరాంధ్ర కార్యదర్శి కోనే శ్రీధర్ తెలియజేశారు. బీసీ సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, ఏపీ ఆదర్శ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రతిభా పరీక్షల్లో పాల్గొన్నారు. పాఠశాల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు జనవరి 4 న జిల్లాస్థాయి ప్రతిభా పరీక్ష జరగనున్నట్టు తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించి విజయనగరం జిల్లా సమన్వయకర్తలుగా ఏలూరి శ్రీనివాసరావు, ఆసాపు చంద్రారావు, పి. ఉమాబాలను నియమించినట్టు కోనే శ్రీధర్ తెలిపారు. విజయనగరం జిల్లాలో ప్రతిభా పరీక్ష జరిగిన పలు పాఠశాలలను సోమవారం సందర్శించిన హిందీ మంచ్ నాయకులు విద్యార్థులను అభినందించారు. ఈ సందరరేగా హిందీ మంచ్ నాయకులు భోగరాజు సూర్యలక్ష్మి, పి. ఉమాబాల, ఏలూరి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ, జాతీయ భాష హిందీపై అభిరుచి పెంచేందుకు, హిందీ సబ్జెక్టు పట్ల భయం పోగొట్టేందుకు హిందీ ప్రతిభా పరీక్షలు ఉపకరిస్తాయిని పేర్కొన్నారు.

కౌమార దివ్యాంగుల సహిత విద్యపై అభిప్రాయాల సేకరణ

విశాలాంధ్ర-రామభద్రపురం : ఎస్సీఈఆర్టీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కౌమార దశలో ఉన్న దివ్యాంగ విద్యార్థులకు అమలవుతున్న సహిత విద్య ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమం పైప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నా మని విజయనగరం, పార్వతీపురం జిల్లాల రీసెర్చ్ సూపర్వైజర్‌గా బాడంగి పిఎంశ్రీ జడ్పీ పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు అన్నారు. సోమవారము జిల్లా పరిషత్ హై స్కూల్ లో అభిప్రా సేకరణ చేపట్టారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రూరల్,అర్బన్ ప్రాంతాలలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలలో సహిత విద్య అమలు తీరును పరిశీలించి, దివ్యాంగ విద్యార్థులకు అందుతున్న విద్యా సదుపాయాలు, ప్రత్యేక బోధనా పద్ధతులు, సహాయక ఉపకరణాల వినియోగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార సూచనలపై సమగ్రంగా అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ అభిప్రాయాల సేకరణ ద్వారా సహిత విద్య అమలులోని లోటుపాట్లను గుర్తించి, రాష్ట్ర స్థాయిలో మరింత సమర్థవంతమైన విద్యా విధానాల రూపకల్పనకు ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తమ అనుభవాలు, సూచనలు స్పష్టంగా నమోదు చేయడం ద్వారా ఈ పరిశోధనకు సహకరించాలని ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు కోరారు. కౌమార దివ్యాంగ విద్యార్థులకు సమాన విద్యావకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు అన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పూసపాటిరేగ: ప్రజల సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించేలా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదేశించారు. సోమవారం ఆమె మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. మండల రెవెన్యూ పరిధిలో ఉన్న భూ సంబంధిత సమస్యలను తహసిల్దార్ ఎస్.వి.రమణతో సమీక్షించారు. చిన్న బత్తివలస పంచాయతీ కార్యాలయం, బీఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణానికి సంబంధించిన స్థల వివాదాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పసుపం గ్రామంలో తారు రహదారి నిర్మాణానికి అడ్డుపడుతున్న వారి వివరాలు చెప్పాలని, సమస్యను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. పూసపాటిరేగ రైతు బజార్ స్థల సేకరణను వేగవంతం చేయాలని ఆదేశించారు. కోనాడ ప్రాంత భూ సమస్యపై స్పందించాలనగా, కోర్టు వ్యవహారం అని చెప్పిన రెవెన్యూ అధికారులను చూసి ఎ "స్టే తెచ్చుకుంటే వదిలేయాలా? ప్రజల సమస్యలు అలాగే ఉండాలా?" అని మండిపడ్డారు. చోడమగ్రహారంలో వరుణ్ మోటార్స్ ప్రహరీలో సుమారు 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఆక్రమణ జరిగినట్లు స్థానికులు ఫిర్యాదు చేయడంతో, దానిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసిన కుటుంబాల వివరాలు కూడా సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఎమ్మార్వో వెంకటరమణ, డిటి కుమార్, మండల సర్వేయర్ గణపతిరావు, ఆర్ఐ మాధురి సర్వే డిటి కళ్యాణి పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు న్యాయం చేసేందుకు చట్టపరిధిలో చర్యలు : ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు.ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు 40 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 20, కుటుంబ కలహాలకు సంబంధించినవి 3, నగదు వ్యవహారాలకు సంబంధించి 3, మోసాలకు సంబంధించి 5, ఇతర అంశాలకు సంబంధించినవి 9 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాల్లో వాస్తవాలను గుర్తించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిసిఆర్బి సిఐ కే. కుమార స్వామి, ఎస్బీ సిఐల ఎ.వి.లీలారావు, అంబేద్కర్, ఎస్ఐ ప్రభావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు. ..

సమగ్ర శిక్ష ఆర్ట్ క్రాఫ్ట్ జిల్లా అధ్యక్షుడిగా సురేష్

విశాలాంధ్ర- రామభద్రపురం: సమగ్ర శిక్ష ఆర్ట్ క్రాఫ్ట్ వ్యాయామ ఉపాధ్యాయుల యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ విజయనగరం జిల్లా అధ్యక్షుడుగా, రాష్ట్ర మీడియా ఆర్గనైజరుగా, జోన్ ఉత్తరాంధ్ర 1 ఇన్చార్జిగా కాళ్ల సురేష్, విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ శేఖర్ ప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ భవనంలో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఏపీ జెఎసి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమారి రెడ్డి శంకరరావు ఆధ్వర్యంలో వీరిని నియమించడం జరిగినదని సురేష్ శేఖర్ తెలిపారు. మండల జిల్లా స్థాయిలో అధిక సభ్యత్వాలతో సంఘ పురోభివృద్ధికి కృషి చేయాలని సంఘానికి నాయకత్వానికి సభ్యత్వమే ప్రధాన బలమని అన్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేష్ శేఖర్ ప్రసాదులు మాట్లాడుతూ రాష్ట్ర శాఖ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సంఘ పటిష్టతకు, సంఘ పురుగు అభివృద్ధికి,కృషిచేసి విజయనగరం జిల్లాశాఖను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపుతామన్నారు. కన్వీనర్లు వెంకటరమణ,కామేశ్వరరావు అభినందించారు.

బాల్యవివాహ నిర్మూలనకు 100 రోజుల ప్రత్యేక ప్రచారానికి శ్రీకారం



విశాలాంధ్ర -భోగాపురం: మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో "బాల్యవివాహరహిత ఆంధ్రప్రదేశ్" కోసం మండల స్థాయి అధికారులతో అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి స్వరూపరాణి మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండని అమ్మాయి, 21ఏళ్లు నిండని అబ్బాయికి వివాహం చట్టవిరుద్ధమన్నారు. ఇది పిల్లల భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. బాల్యవివాహాలు విద్యాభ్యాసాన్ని అడ్డుకోవడంతో పాటు ఆరోగ్య, మానసిక సమస్యలకు దారితీస్తాయని వివరించారు. బాల్య వివాహాలు నివారణ ప్రచార కార్యక్రమం నవంబర్ 27 నుండి 08 మార్చ్ 2026 వరకు మూడు విడతలుగా నిర్వహించనున్నారు. పాఠశాలలు, కళాశాలలో అవగాహన, వివాహాల నిర్వహణలో ఉన్న కుటుంబాలు నిర్వాహకులకు మార్గదర్శనం, గ్రామసభల ద్వారా గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించనున్నామన్నారు. ఐసిడిఎస్ అధికారి బాల్యవివాహల దుష్పరిణామాలు, చట్టపరమైన చర్యలను వివరించారు. మిషన్ శక్తి ప్రతినిధులు చట్టాల అమలుపై సూచనలు ఇవ్వగా, పోలిపల్లి ఆరోగ్య కేంద్ర వైద్యులు టీనేజ్ గర్భధారణ, శిశు మరణాలు వంటి ఆరోగ్యపరమైన ప్రమాదాలను వెల్లడించారు. స్వచ్ఛంద సంస్థలు పిల్లల రక్షణ చట్టాలు, హెల్ప్‌లైన్ సమాచారం గురించి వివరించారు. విద్యాధికారి పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు, పోటీల ద్వారా బాల్యవివాహ నిర్మూలన సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

సమర్పించిన ఫిర్యాదుల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవాలి - కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి (కలెక్టరేట్): తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, డిఆర్వో వై. సత్యన్నారాయణ రావు లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు అధికారులకు సూచించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్దిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గుర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివా రించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్దిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1100 కాల్‌చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 288 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జి.రామారావు, డ్వామా, మెప్మా, గృహనిర్మాణ పధక సంచాలకులు పూర్ణిమ దేవి, కె సరోజినీ, శ్రీనివాస్, డి ఈ ఓ జి.అప్పారావు నాయుడు, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి హైమవతి, జిల్లా ఎక్సైజ్, రవాణా శాఖ అధికారులు వి సుదీర్, జి మనోహర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు.



హక్కులను కాలరాస్తున్న కూటమి పాలకులు.. వైసీపీ నాయకుల ధ్వజం..

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఉచిత విద్య, ఉచిత వైద్యం వంటి ప్రజా హక్కులను కూటమి పాలకులు కాలరాస్తున్నారు అంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దశమెత్తారు. సోమవారం చీపురుపల్లి పట్టణంలో మూడు రోడ్ల కూడలిలో మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూష సారథ్యంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్యాంగ నిబంధనలు సైతం ఉల్లంఘిస్తూ కూటమి పాలకులు ప్రజల హక్కులను కంగుతో తొక్కుతున్నారన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడం వలన పేద విద్యార్థులకు ఉచిత వైద్యం ఉచిత విద్య దూరమవుతుందని, కూటమి పాలకుల అనాలోచిత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున నిరంతర పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసన నాయుడు, మీసాల వరహాల నాయుడు,బెల్లాన వంశీకృష్ణ చీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి,రాష్ట్ర రైతువిభాగం జాయింట్ సెక్రటరీ ధన్నాన జనార్దన, నియోజకవర్గం వాలంటీర్ల విభాగం అధ్యక్షులు బెల్లాన త్రినాధరావు,చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు పతివాడ రాజారావు,,అధికారుల శ్రీనుబాబు, రేవళ్ల సత్తిబాబు,ఇప్పిలి కార్తిక్, చీపురుపల్లి పంచాయతీ ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు,పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పచ్చని పొలాలను నాశనం చేస్తూ స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి తాము వ్యతిరేకం....

రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: చీపురుపల్లి నియోజకవర్గంలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా సోమవారం విజయనగరం లో జరిగిన ఆందోళన కు రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఈ మేరకు సోమవారం చీపురుపల్లి నియోజకవర్గ రైతులు తమ ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ విజయనగరం లో నిర్వహించిన ర్యాలీకి రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసరపు శేఖర్ యాదవ్ మద్దతిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షించుకోవడంలో తంటాలు పడుతున్న కూటమి ప్రభుత్వం విజయనగరం జిల్లా గుర్ల మండలంలో పచ్చని పొలాలను పాడుచేస్తూ ఇక్కడ స్టీల్ ప్లాంట్ నిర్మించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, తమ సంపూర్ణ మద్దతు ఇక్కడ రైతులకు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఉద్యమానికి మద్దతుగా భారత చైతన్య యువజన పార్టీ నేత బోడే రామచంద్ర యాదవ్ ని తీసుకువచ్చి ఆందోళన చేపడతామని తెలిపారు. చీపురుపల్లి నియోజకవర్గ ప్రజలకు, రైతులకు ఎటువంటి సమాచారం లేకుండా స్టీల్ ప్లాంట్ నిర్మించడానికి ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వడం సరి కాదని దీన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో భారత చైతన్య యువజన పార్టీ నేత బోడే రామచంద్ర యాదవ్ ని రైతుల తరఫున ఆశ్రయించి ఉద్యమానికి పిలిచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన లో అధిక సంఖ్యలో స్థానికులు రైతులు, యువత పాల్గొన్నారు.

చెరుకు క్రషింగ్ పురోగతిపై జెసి సమీక్ష

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో చెరుకు క్రషింగ్ కార్యకలాపాల పురోగతిని జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్ సోమవారం సమీక్షించారు. చెరుకు రవాణా, క్రషింగ్, రైతులకు చెల్లింపులు, మిల్లుల పనితీరుపై అధికారులు వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే క్షేత్రస్థాయిలో సమావేశం నిర్వహించి రైతుల సమస్యలు, షుగర్ ఫ్యాక్టరీల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటామని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఎఫ్.ఆర్.పి.ని పెంచిన ధరను ప్రభుత్వానిదిగా సమక్షంలో అధికారికంగా ప్రకటించనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో చెరుకు విస్తీర్ణం రెండున్నర లక్షల టన్నులుగా ఉండగా, అది నాలుగు లక్షల ఎకరాలకు విస్తరించాల్సిన అవసరం ఉందని జెసి పేర్కొన్నారు. చెరకు సాగు విస్తరణకు వ్యవసాయ శాఖ అధికారులు, తాసిల్దార్లు కృషి చేయాలని ఆదేశించారు. చెరకు సాగు పెంపుతో షుగర్ ఫ్యాక్టరీల మిల్లింగ్ సామర్థ్యం సక్రమంగా వినియోగించుకునే అవకాశాలు మెరుగుపడతాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేన్ కమిషనర్ %డి% డిప్యూటీ కమిషనర్ (షుగర్ ఫ్యాక్టరీ) ఎం. సత్యనారాయణ, సంకిలి షుగర్ ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ వెంకట సూర్య, కేన్ హెడ్ కమల్ పట్నాయక్, చీపురుపల్లి ఆర్డీవో సత్యవేణి, జిల్లా వ్యవసాయ అధికారి వి టి రామారావు, తాసిల్దారు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో విద్యార్థికి తీవ్ర గాయాలు

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-మెంటాడ: మండలంలోని ఆండ్ర జెడ్పీ హైస్కూల్లో టెన్త్ విద్యార్థి కిలారి రామ్ చరణ్ సోమవారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. పాఠశాల ప్రత్యేక తరగతి నిమిత్తం హైస్కూల్ కు వచ్చిన విద్యార్థి, క్లాసులు ప్రారంభానికి సమయం ఉండడంతో కొత్తగా నిర్మిస్తున్న పాఠశాల పైభాగానికి వెళ్ళాడు.పాఠశాల పైనుంచి కొద్దిసేపటికే పైనుంచి కిందకు పడిపోయాడు.శబ్దం విని అక్కడే ఉన్న విద్యార్థుల పరిగెత్తారు.పడిపున్న విద్యార్థిని చూసిన సహచర విద్యార్థులు భయంతో కేకలు వేయడంతో గ్రామస్తులు అక్కడకు చేరుకున్నారు. గాయపడిన విద్యార్థి రామ్ చరణ్ ను ఉపాధ్యాయులు, గ్రామస్తులు హుటాహుటిన గజపతినగరం ఏరియా ఆస్పత్రికి తీసుకువెళ్లారు, పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి వైద్యులు విజయనగరం జీజీహెచ్ కు తరలించారు. శరీరం పై గాయాలు బట్టి విద్యుత్ ఘాతానికి గురైనట్లు వైద్యులు స్పష్టం చేశారని కుటుంబ సభ్యులు చెప్పారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

పాఠశాల భవనం మీదుగా వెళ్తున్న విద్యుత్ వైర్లు తొలగించాలని ఉపాధ్యాయులు విద్యుత్ శాఖ అధికారులను లిఖితపూర్వకంగా కోరారని, తమ విన్నపాల పట్టించుకోకపోవడం వలనే ప్రమాదం సంభవించిందని ఎంఈఓ మోహనరావు, హై స్కూల్ ఉపాధ్యాయులు ఆరోపించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న కిలారి రామ్ చరణ్ ను పరామర్శించి రామ్ చరణ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న డిప్యూటీ డిఇఓ కె.మోహన్ రావు యం.ఇ.ఓ శివాజీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - జామి: మండలంలోని విజినిగిరి గ్రామంలో ఉన్న విజినిగిరి హెల్పింగ్ హాండ్స్ సంస్థ ప్రతీ నెలా గ్రామంలోని నిరుపేదలకు నెలవారీ రేషన్ సరుకులను నిరుపేదలకు అందజేయడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఈనెల నిత్యవసర వస్తువులను గ్రామంలోని పెద్దల చేతుల మీదుగా నిరుపేదలకు అందజేశారు. ఈకార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కొవ్వాడ సన్యాసినాయుడు, కిలారి శ్రీనివాసరావు, కె.రమేష్, వి.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలపై ఆందోళనలు

ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగులు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఎఐటీయూసీ మరియు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నిరసనలు నిర్వహించారు. చీపురుపల్లి డీసీసీబీ బ్రాంచ్ వద్ద జరిగిన ధర్నాలో అనేక మంది ఉద్యోగులు పాల్గొన్నారు. ఉద్యోగుల సంఘం నేతలు మాట్లాడుతూ, గత సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కీలక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 2019, 2024 పెండింగ్ వేతనాల విడుదల, గ్రామ సహకార సంఘ సిబ్బందికి గ్రాట్యుటీ పెంపు, ఆరోగ్య బీమా సౌకర్యాల మెరుగుదల, పదోన్నతులు, ప్రమోషన్లు, డీఎల్ఎస్ఎఫ్ ద్వారా ఉద్యోగ భర్తీలు వంటి కీలక అంశాలను వారు ప్రస్తావించారు. "ఉద్యోగుల కష్టాలు దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని" యూనియన్ నాయకులు హెచ్చరించారు.దీంతో సహకార సంఘాలలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగుల ఆందోళన మళ్లీ ప్రధానంగా మారింది. "పోరాడితే పొందుతాం - సాధించి తీరుతాం!" అంటూ ధర్నా ప్రాంగణం మార్మోగింది.

ఐయన్‌టియస్ఓలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పరీక్షలో ఐ ఎన్.టి.ఎస్.ఓ పరీక్షల్లో పట్టణంలో రింగ్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో సెటిలైట్ లెవెల్ 1 నుండి లెవెల్ 2కి వివిధ విభాగాల్లో మొత్తం 874 మంది ఎంపికైనట్లు పాఠశాల ప్రాంతీయ సంచాలకులు వి. శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో 3 లెవెల కు ఎక్కువమంది ఎంపిక కావాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. విక్రమ్ పాఠశాల డీన్, సూర్యచంద్ర, ఇన్చార్జులు సత్యనారాయణ, హరిక ఫ్లస్ ఆర్ శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

4మాసాల్లో పోక్సో కేసులో నిందితుడికి 20 సం.ల జైలు, జరిమానా

ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా మహిళా పోలీసు స్టేషనులో 2025 .లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు విజయనగరం పట్టణం గాజులరేగకు చెందిన బొండపల్లి సత్యారావు (59 సం.లు)కు విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే. నాగమణి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5వేల జరిమానా విధించడంతో పాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలు మంజూరు చేస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తితే విజయనగరం పట్టణం గాజులరేగకు చెందిన బొండపల్లి సత్యారావు, (59సం.లు) తన మనవరాలు అయిన ఒక మైనరు బాలిక (6 సం.లు)ను ఇంట్లో ఎవరు లేని సమయంలో బలాత్కారం చేసాడు. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లి మహిళా పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా, మహిళా పిఎస్ ఎస్ఐ జి.శిరీష పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసినారు. అనంతరం, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఆర్.గోవిందరావు కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసినారు. నిందితుడు బొండపల్లి సత్యారావు (59సం. లు) పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 5 వేలు జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ. 5 లక్షలు మంజూరు చేస్తూ తీర్పు వెల్లడించారని తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు తరుపున పోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎం.ఖజానా రావు వాదనలు వినిపించారన్నారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసి, నిందితుడిని శిక్షించబడే విధంగా సమర్ధవంతంగా పని చేసిన మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, సి.ఐ. ఇ.నరసింహ మూర్తి, సి.ఎం.ఎస్. హెచ్.సి. సిహెచ్. రామకృష్ణ, కోర్టు కానిస్టేబుల్ జి.నగరావు, స్పెషల్ పిపి ఎం.ఖజానా రావులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఏకగ్రీవంగా జరిగిన ఏపీఎన్జీజీవో తెర్లాం యూనిట్ ఎన్నికలు

విశాలాంధ్ర-తెర్లాం: మండల కేంద్రంలో సోమవారం అనగా డిసెంబరు 8 న ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం తెర్లాం తాలూకా యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల షెడ్యూల్ లో భాగంగా నామినేషన్ ప్రక్రియ లో ఈరోజు సింగిల్ సెట్ నామినేషన్ లు రావడం తో ఎన్నికలు ఏకగ్రీవం గా జరిగాయని ఎన్నికల అధికారి జి. సూర్యనారాయణ ఎన్నికల సహాయ అధికారి బి.రామారావు ప్రకటించారు. నూతన ప్రెసిడెంటుగా ఎన్ నాగేశ్వరరావు మెడికల్, అసోసియేట్ ప్రెసిడెంటుగా పి.విజయకుమార్ పంచాయతీ రాజ్ ఎస్.విజయ్యారావు, ఉపాధ్యక్షులుగా సి.హెచ్ జోగి నాయుడు మెడికల్ ఎం.మహేష్ పంచాయతీ రాజ్ ఎస్.దాస్ హాస్టల్ వెల్ఫేర్, కార్యదర్శి గా కె.ప్రసాద రావు పంచాయతీ రాజ్ పి సత్యనారాయణ వి.రామ్ గోపాల్ ,సి హెచ్.నిర్మల దేవి మెడికల్ కోశాధికారిగా టి.అరుణ్ సూర్య ఖజానా శాఖ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు జిల్లా కౌన్సిల్ సభ్యులు పి శివ ప్రసాద్ ,ఎస్.వసంత రావు,పావని, కృష్ణంనాయుడు, విజయ్ కిరణ్ ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా బి.బలరాం నాయుడు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో, ముఖ్యంగా హాజరైన మహిళా ఉద్యోగులు తో మెయిన్ రోడ్ లో భారీర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో విజయనగరం జిల్లా ఏపీఎన్జీజీఓ అధ్యక్షులు టి.శ్రీధర్ బాబు , కార్యదర్శి ఏ. సురేష్ పార్వతీపురం మన్యం జిల్లా ఆర్ హాక్ కమిటీ చైర్మన్ జీ.వి. ఆర్ .ఎస్.కిషోర్ సాలూరు అధ్యక్షులు బి.పద్మలత జిల్లా ఉపాధ్యక్షులు స్వప్న , కెవి శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే పి ఆర్ సి మంజూరు చెయ్యాలని ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ బకాయిలు క్లియర్ చెయ్యాలని నోషనల్ ఇంక్రిమెంట్, ఈ హెచ్ ఎస్ లోపాలు ఇతర సమస్యలపై నిరంతరం సుదీర్ఘపోరాటం చేస్తున్న రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ విద్యాసాగర్, కామ్రేడ్ డి.వి రమణ ఆదేశముల ప్రకారం ప్రతి కార్యాచరణను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో విజయనగరం పట్టణ అధ్యక్షులు వై ఆనంద్ కుమార్, యూనిట్ అధ్యక్షులు, చీపురుపల్లి తాలూకా యూనిట్ కార్యదర్శి అప్పల స్వామి ,పార్వతీపురం తాలూకా యూనిట్ నాయకులు దుర్గా ప్రసాద్ మధు శంకర్, మీసాల శ్రీధర్ వితదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హిందీ ప్రతిభా పరీక్షల నిర్వహణ

అభినందించిన హిందీ మంచ్ నాయకులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: హిందీ సేవా సదన్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 6 నుండి 10 తరగతుల విద్యార్థులకు హిందీ టాలెంట్ టెస్ట్ సోమవారం ఉత్సాహంగా జరిగింది. ఉమ్మడి ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో హిందీ మంచ్ సంస్థ ద్వారా వివిధ పాఠశాలల నుండి దాదాపు 3,000 మంది ప్రతిభా పరీక్షలకు హాజరైనట్లు హిందీ మంచ్ ఉత్తరాంధ్ర కార్యదర్శి కోనే శ్రీధర్ తెలియజేశారు. బీసీ సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలలు, కెజీబీవీ, ఏపీ ఆదర్శ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రతిభా పరీక్షల్లో పాల్గొన్నారు. పాఠశాల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు జనవరి 4 న జిల్లాస్థాయి ప్రతిభా పరీక్ష జరుగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించి విజయనగరం జిల్లా సమన్వయకర్తలుగా ఏలూరి శ్రీనివాసరావు, ఆసాపు చంద్రారావు, పి. ఉమాబాలు నియమించినట్లు కోనే శ్రీధర్ తెలిపారు. విజయనగరం జిల్లాలో ప్రతిభా పరీక్ష జరిగిన పలు పాఠశాలలను సోమవారం సందర్శించిన హిందీ మంచ్ నాయకులు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా హిందీ మంచ్ నాయకులు భోగరాజు సూర్యలక్ష్మి, పి. ఉమాబాల, ఏలూరి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ, జాతీయ భాష హిందీపై అభిరుచి పెంచేందుకు, హిందీ సబ్జెక్టు పట్ల భయం పోగొట్టేందుకు హిందీ ప్రతిభా పరీక్షలు ఉపకరిస్తాయని పేర్కొన్నారు.

కౌమార దివ్యాంగుల సహిత విద్యపై అభిప్రాయాల సేకరణ

విశాలాంధ్ర-రామభద్రపురం: ఎస్సీఈఆర్టీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కౌమార దశలో ఉన్న దివ్యాంగ విద్యార్థులకు అమలవుతున్న సహిత విద్య ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమం ప్రైధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నామని విజయనగరం, పార్వతీపురం జిల్లాల రీసెర్చ్ సూపర్‌వైజర్‌గా బాధ్యత వహిస్తున్న డైట్ పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ హై స్కూల్ లో అభిప్రాయ సేకరణ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్,అర్బన్ ప్రాంతాలలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలలో సహిత విద్య అమలు తీరును పరిశీలించి, దివ్యాంగ విద్యార్థులకు అందుతున్న విద్యా సదుపాయాలు, ప్రత్యేక బోధనా పద్ధతులు, సహాయక ఉపకరణాల వినియోగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార సూచనలపై సమగ్రంగా అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ అభిప్రాయాల సేకరణ ద్వారా సహిత విద్య అమలులోని లోటుపాట్లను గుర్తించి, రాష్ట్ర స్థాయిలో మరింత సమర్థవంతమైన విద్యా విధానాల రూపకల్పనకు ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తమ అనుభవాలు, సూచనలు స్పష్టంగా నమోదు చేయడం ద్వారా ఈ పరిశోధనకు సహకరించాలని ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు కోరారు. కౌమార దివ్యాంగ విద్యార్థులకు సమాన విద్యావకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు అన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పూసపాటిరేగ: ప్రజల సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించేలా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదేశించారు. సోమవారం ఆమె మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. మండల రెవెన్యూ పరిధిలో ఉన్న భూ సంబంధిత సమస్యలను తహసీల్దార్ ఎన్.వి.రమణతో సమీక్షించారు. చిన్న బత్తివలస పంచాయతీ కార్యాలయం, బీఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణానికి సంబంధించిన స్థల వివాదాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పసుపం గ్రామంలో తారు రహదారి నిర్మాణానికి అడ్డుపడుతున్న వారి వివరాలు చెప్పాలని, సమస్యను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. పూసపాటిరేగ రైతు బజార్ స్థల సేకరణను వేగవంతం చేయాలని ఆదేశించారు. కోనాడ ప్రాంత భూ సమస్యపై స్పందించాలని, కోర్టు వ్యవహారం అని చెప్పిన రెవెన్యూ అధికారులను చూసి "స్టే తెచ్చుకుంటే వదిలేయాలా? ప్రజల సమస్యలు అలాగే ఉండాలా?" అని మండిపడ్డారు. చోడమ్మగ్రహారంలో వరుణ్ మోటార్స్ ప్రహరీలో సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ జరిగినట్లు స్థానికులు ఫిర్యాదు చేయడంతో, దానిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసిన కుటుంబాల వివరాలు కూడా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఎమ్మార్వో వెంకటరమణ, డిటి కుమార్, మండల సర్వేయర్ గణపతిరావు, ఆర్ఐ మాధురి సర్వే డిటి కళ్యాణి పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు న్యాయం చేసేందుకు చట్టపరిధిలో చర్యలు : ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు.ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుదారుల సమస్యలకు చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ ఆదేశించారు.పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు 40 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 20, కుటుంబ కలహాలకు సంబంధించినవి 3, నగదు వ్యవహారాలకు సంబంధించి 3, మోసాలకు సంబంధించి 5, ఇతర అంశాలకు సంబంధించినవి 9 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాల్లో వాస్తవాలను గుర్తించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిసిఆర్బి సిఐ కే. కుమార స్వామి, ఎస్బి సిఐలు ఎ.వి.లీలారావు, అంబేద్కర్, ఎస్ఐ ప్రభావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు. ..

సమగ్ర శిక్ష ఆర్ట్ క్రాఫ్ట్ జిల్లా అధ్యక్షుడిగా సురేష్

విశాలాంధ్ర- రామభద్రపురం: సమగ్ర శిక్ష ఆర్ట్ క్రాఫ్ట్ వ్యాయామ ఉపాధ్యాయుల యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ విజయనగరం జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర మీడియా ఆర్గనైజర్‌గా, జోన్ ఉత్తరాంధ్ర 1 ఇన్చార్జిగా కాళ్ల సురేష్, విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ శేఖర్ ప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడ రెవెన్యూ నర్సీస్ అసోసియేషన్ భవనంలో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఏపీ జెఏసి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమార్ రెడ్డి శంకరరావు ఆధ్వర్యంలో వీరిని నియమించడం జరిగిందని సురేష్ శేఖర్ తెలిపారు. మండల జిల్లా స్థాయిలో అధిక సభ్యత్వాలతో సంఘ పురోభివృద్ధికి కృషి చేయాలని సంఘానికి నూతనోత్సాహం తెస్తామని సభ్యత్వాలే ప్రధాన బలమని అన్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేష్ శేఖర్ ప్రసాదులు మాట్లాడుతూ రాష్ట్ర సంఘ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సంఘ పటిష్టతకు, సంఘ పురోభివృద్ధికి,కృషిచేసి విజయనగరం జిల్లాశాఖను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతామన్నారు. కన్వీనర్లు వెంకటరమణ,కామేశ్వరరావు అభినందించారు.

బాల్యవివాహ నిర్మూలనకు 100 రోజుల ప్రత్యేక ప్రచారానికి శ్రీకారం

విశాలాంధ్ర-భోగాపురం: మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో "బాల్యవివాహరహిత ఆంధ్రప్రదేశ్" కోసం మండల స్థాయి అధికారులతో అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి న్యాయవాది మాట్లాడుతూ, 18 ఏళ్ల నిండని అమ్మాయి, 21ఏళ్లు నిండని అబ్బాయికి వివాహం చట్టవిరుద్ధమన్నారు. ఇది పిల్లల భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. బాల్యవివాహాలు విద్యాభ్యాసాన్ని నిలిపివేయడంతో పాటు ఆరోగ్య, మానసిక సమస్యలకు దారితీస్తాయని వివరించారు. బాల్య వివాహాల నివారణ ప్రచార కార్యక్రమం నవంబర్ 27 నుండి 08 మార్చ్ 2026 వరకు మూడు విడతలుగా నిర్వహించనున్నారు. పాఠశాలలు, కళాశాలలో అవగాహన, వివాహాల నిర్వహణలో ఉన్న కుటుంబాలు నిర్వాహకులు మార్గదర్శనం, ప్రజా ప్రతినిధుల సహకారంతో అవగాహన సదస్సులు నిర్వహించనున్నామన్నారు. ఐసిడిఎస్ అధికారి బాల్యవివాహాల దుష్పరిణామాలు, చట్టపరమైన చర్యలను వివరించారు. మిషన్ శక్తి ప్రతినిధులు చట్టాల పట్ల సూచనలు ఇవ్వగా, పోలిపల్లి ఆరోగ్య కేంద్ర వైద్యులు టీనేజ్ గర్భధారణ, శిశు మరణాలు వంటి ఆరోగ్యపరమైన ప్రమాదాలను వెల్లడించారు. స్వచ్ఛంద సంస్థలు పిల్లల రక్షణ చట్టాలు, హెల్ప్‌లైన్ సమాచారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు, పోటీల ద్వారా బాల్యవివాహ నిర్మూలన సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

సమర్పించిన ఫిర్యాదుల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవాలి - కలెక్టర్ విజయ క్రిష్ణన్



విశాలాంధ్ర-అనకాపల్లి (కలెక్టరేట్): తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, డిఆర్వో వై. సత్యన్నారాయణ రావు లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అధికారులకు వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు అధికారులను సూచించారు. అనంతరం పరిష్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్దిష్ట సమయంలోనే పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ఫిర్యాదులను పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివా రించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనలు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార ప్రగతిపై పర్యవేక్షణ చేసి నిర్దిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన ఫిర్యాదుల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1100 కాల్‌చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ లో 288 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ జి.రామారావు, డ్వామా, మెప్మా, గృహనిర్మాణ పథక సంచాలకులు పూర్ణిమ దేవి, టి సరోజిని, శ్రీనివాస్, డి ఈ ఓ జి.అప్పారావు నాయుడు, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి హైమవతి, జిల్లా ఎక్సైజ్, రవాణా శాఖ అధికారులు వి సుధీర్, జి మనోహర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు.